This Question Paper contains 4 Printed Pages.

**03T(A)**

# TELUGU, Paper-I

*(First language)*
(Composite Course)
**Parts A and B**

**Time : 3 hours 15 min.]** **[Maximum Marks : 60**

**సూచనలు :**

(1) ఈ ప్రశ్నపత్రంలో **Part-A, Part-B** అనే విభాగాలుంటాయి.
(2) **Part-A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part-A** కు సమాధాన పత్రంలో, **Part-B** కు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాలి.
(3) అన్ని ప్రశ్నలకూ సమాధానాలు రాయాలి. ప్రతిపదార్థ, వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.
(4) మొదటి **15** ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన **3** గం॥ సమాధానాలు రాయడానికి కేటాయించాలి.

---

## Part - A

***Time : 2 hours 30 minutes*** ***Marks : 40***

**I. అవగాహన – ప్రతిస్పందన** (15 మార్కులు)

**1×5=5**

**1.** క్రింది పద్యాలలో **ఒక** పద్యానికి ప్రతిపదార్థం రాయండి.

దెసలను కొమ్ము లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసఁగఁగ నూఁది నిక్కి రజనీశ్వరుఁ డున్నతలీలఁ బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంతనిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనఁ బ్రాకె సముత్సుకాకృతిన్.

**(లేదా)**

చిక్కని పాలపై మిసిమిఁ జెందిన మీఁగడ పంచదారతో
మెక్కినభంగి నీ విమల మేచక రూప సుధారసంబు నా
మక్కువ పళ్ళెరంబున సమాహితదాస్యమనేటిదోయిటన్
దక్కెనటంచు జుఱ్ఱెదను దాశరథీ కరుణాపయోనిధీ!

2. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5

కమలములు నీట బాసినఁ
కమలాప్తుని రశ్మిసోఁకి కమలిన భంగిన్
తమ తమ నెలవులు తప్పినఁ
దమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ!

ప్రశ్నలు :

అ) కమలములు నీటిని విడిచిపెట్టి బయటికి వస్తే ఏం జరుగుతుంది?

ఆ) ఎప్పుడు మిత్రులు శత్రువు లౌతారు?

ఇ) 'తమ తమ స్థానములు తప్పినప్పుడు' అనే భావాన్ని ఇచ్చే పద్యపాదం ఏమిటి?

ఈ) తామరలకు మిత్రుడు ఎవరు?

ఉ) ఈ పద్యంలోని మకుటం ఏది?

3. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×½=2½

చదువుకోని సామాన్య ప్రజలకు తరతరాలుగా వస్తున్న నోటి మాటల భాష ఒక్కటే వాడుకలో ఉండగా, చదువుకున్న వాళ్ళకు, ఆ భాషతో పాటు గ్రంథాల్లో ఉన్న కావ్యభాష కూడా అవసరమైంది. కావ్యాలు రాసేటప్పుడు తమకు పూర్వులు రాసిన భాషలోనే తాముకూడా రాస్తూ వచ్చారు. పూర్వులు ఉపయోగించిన ఛందస్సులనే తామూ ఉపయోగిస్తూ వచ్చారు. కానీ కావ్యాలను గురించి నోటితో చెప్పేటప్పుడు వాడుక భాషలోనే వివరిస్తూ, వ్యాఖ్యానిస్తూ వచ్చిన ఆ వివరణలనూ, వ్యాఖ్యానాలను రాయడం మొదలు పెట్టేసరికి కావ్య భాష ప్రభావం కొంత చొరబడుతూ వచ్చింది. ఇది వ్యావహారిక భాష , గ్రాంథిక భాషలను కలిపినట్లు అనిపిస్తుంది. అది ఉద్దేశపూర్వకంగా జరిగిందని చెప్పడానికి వీలు లేదు. అయినా వచన రచనా సంప్రదాయానికి వాడుక భాషే ప్రధానంగా ఉండేది.

ప్రశ్నలు:

(అ) చదువుకున్న వాళ్ళకు ఏ భాష అవసరమైంది?

(ఆ) కావ్యాలను ఏ భాషలో చెప్పేవారు?

(ఇ) వ్యాఖ్యానాలు చేసేటప్పుడు ఏ భాష ఉండేది?

(ఈ) వచన రచనకు వాడిన భాష ఏది?

(ఉ) చదువుకోని వాళ్ళ భాష ఏమిటి?

4. క్రింది లేఖ చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. **5×½=2½**

శ్రీశైలం,
18-2-2019.

ప్రియమైన మిత్రుడు అనంత కుమార్‌కు,

నేను బాగా చదువుతున్నాను. నీవు బాగా చదువుతున్నావని అనుకుంటున్నాను. ముఖ్యముగా రాయునది. ఇటీవల మా పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మా జిల్లాకలెక్టరు గారు వచ్చారు. జిల్లావిద్యాశాఖాధికారి సభకు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల నివేదికను అందించారు. దేశప్రగతి విద్యార్థుల చేతుల్లోనే ఉందని కలెక్టరు గారు బోధించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో బహుమతులు పొందిన విద్యార్థులను విద్యాశాఖాధికారి గారు అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పెద్దలకు నమస్కారాలు తెలుపగలవు.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు,
అవంచ ప్రసాద్.

చిరునామా :
పి. అనంత కుమార్,
10వ తరగతి,
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,
బాపట్ల,
గుంటూరు జిల్లా.

**ప్రశ్నలు :**

(అ) అవంచ ప్రసాద్ ఎక్కడ నివసిస్తున్నాడు?

(ఆ) పాఠశాల నివేదికను ఎవరు అందించారు?

(ఇ) అనంత కుమార్ ఏ పాఠశాలలో చదువుతున్నాడు?

(ఈ) ముఖ్య అతిథిగారు ఇచ్చిన సందేశం ఏమిటి?

(ఉ) ఈ లేఖలో ఏ విషయం ప్రస్తావించబడింది?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (25 మార్కులు)

(అ) క్రింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయండి. 5× 2=10

5. 'మాణిక్యవీణ' పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.

6. 'పీఠిక' ప్రక్రియను వివరించండి.

7. "కష్టం ఒకళ్ళది ఫలితం మరొకళ్ళది" అని అనడంలో రచయిత ఉద్దేశం ఏమై ఉంటుంది?

8. "ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని" అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందుకు పేర్కొన్నారు?

9. యుద్ధ భూమిలో రావణుని పక్షం వదలి శ్రీరాముని శరణాగతి పొందిన రావణుని సోదరుని పాత్ర స్వభావం రాయండి.

(ఆ) క్రింది ప్రశ్నలకు పది వాక్యాలకు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి. 3× 5=15

10. 'శతక మధురిమ' పాఠ్యభాగం ఆధారంగా సజ్జనుని లక్షణాలను వివరించండి.

(లేదా)

'భిక్ష' పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

11. శ్రీమద్రామాయణంలో చిత్రింపబడిన మానవీయ సంబంధాలను వివరించండి.

(లేదా)

భరతుడు చేసిన పాదుకా పట్టాభిషేక వృత్తాంతాన్ని విశ్లేషించండి.

12. మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలియజేసే విధంగా కొన్ని నినాదాలు రాయండి.

(లేదా)

పల్లెల గొప్పదనాన్ని, అక్కడి ప్రజల అనుబంధాలను ప్రశంసిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

---

This Question Paper contains 4 Printed Pages.

**03T(B)**

# TELUGU, Paper-I

*(First language)*
(Composite Course)
**Parts A and B**

**Time : 3 hours 15 min.]** **[Maximum Marks : 60**

**సూచనలు :** (i) విద్యార్థులు సమాధానాలను ఈ ప్రశ్నపత్రంలోనే నిర్దేశించిన విధంగా సంబంధించిన ప్రశ్నల ఎదురుగా ఇచ్చిన బ్రాకెట్లలో రాయాలి.

(ii) పూర్తి చేసిన **Part-B** ప్రశ్న పత్రాన్ని **Part-A** సమాధాన పత్రంతో జతపరచండి.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 20***

**III. భాషాంశాలు**

● క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి, వాటికెదురుగా నున్న బ్రాకెట్లలో ఆ సమాధానాలను సూచించే [A/B/C/D] అక్షరాలను రాయండి. **18×1=18**

1. పాఠాన్ని <u>ఆకళింపు</u> చేసుకున్నారు. – గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి. [ ]
   - (A) ఆశ్వాసన (B) అవగాహన
   - (C) ఆలాపన (D) ఆరాధన

2. తిథి, వార, నక్షత్ర నియమం లేకుండా ఇంటికి భోజనానికి వచ్చువాడు – అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించండి. [ ]
   - (A) అనాగతుడు (B) అసురుడు
   - (C) అతిథి (D) అక్షరుడు

3. <u>పసిడి</u>తో ఆభరణాలు చేస్తారు. – గీత గీసిన పదానికి పర్యాయ పదాలను గుర్తించండి. [ ]
   - (A) బంగారం, హేమం (B) సువర్ణం, జలజం
   - (C) సువర్ణం, రజతం (D) కాంచనం, కాంతం

4. గురువును గౌరవించాలి. – గీత గీసిన పదానికి నానార్థాలను గుర్తించండి. [ ]

(A) అవజ్ఞాని, ప్రజ్ఞాని
(B) ఉపాధ్యాయుడు, తండ్రి
(C) తాత, తనయుడు
(D) ఆచార్యుడు, అనామకుడు

5. అందరు విజ్ఞానం పొందాలి. – గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి. [ ]

(A) వెజ్ఞానం
(B) విజానం
(C) విన్నానం
(D) విన్నాణం

6. ఇప్పీటి మీద ఆగ్రహం తగదు. – గీత గీసిన పదం ఏ సంధి? [ ]

(A) గుణ సంధి
(B) సవర్ణదీర్ఘ సంధి
(C) వృద్ధి సంధి
(D) త్రిక సంధి

7. ప్రముఖమైనదినం – ఈ విగ్రహ వాక్యానికి సమాస పదం గుర్తించండి. [ ]

(A) దినమైనప్రముఖం
(B) ప్రముఖదినం
(C) దినప్రముఖం
(D) ప్రముఖైకదినం

8. నలుదిక్కులు కలయ తిరిగారు. – గీత గీసిన పదం ఏ సమాసము? [ ]

(A) ద్విగు సమాసము
(B) షష్ఠీ తత్పురుష
(C) అవ్యయీభావ సమాసము
(D) బహువ్రీహి సమాసము

9. అనువౌ – ఈ పదానికి గణమును గుర్తించండి. [ ]

(A) 'య' గణం
(B) 'భ' గణం
(C) 'స' గణం
(D) 'త' గణం

10. భ, ర, న, భ, భ, ర, వ – ఈ గణాలు గల వృత్తమును గుర్తించండి. [ ]

(A) చంపకమాల
(B) ఉత్పలమాల
(C) శార్దూలం
(D) కందము

11. మా పొలంలో బంగారం పండింది. – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి. [ ]

(A) స్వభావోక్తి అలంకారం
(B) అర్థాంతర న్యాసాలంకారం
(C) ఉపమాలంకారం
(D) అతిశయోక్తి అలంకారం

12. అర్థభేదం లేకపోయినా, తాత్పర్య భేదం ఉండునట్లుగా ఒక పదం వెంటవెంటనే వచ్చినట్లైతే అది ఏ అలంకారం? [ ]

(A) ముక్తపదగ్రస్తాలంకారం
(B) యమకాలంకారం
(C) లాటానుప్రాసాలంకారం
(D) వృత్త్యనుప్రాసాలంకారం

13. వృద్ధుడు బాలుడిని పరీక్షించాడు. వృద్ధుడు ప్రేమగా చేరదీశాడు.
– ఈ వాక్యాలు సంశ్లిష్ట వాక్యంగా మారడం గుర్తించండి. [ ]

(A) వృద్ధుడు బాలుడిని పరీక్షించడం కోసం ప్రేమగా పరీక్షించాడు.
(B) వృద్ధుడు బాలుడిని ప్రేమగా పరీక్షించాలనుకొని చేరదీశాడు.
(C) వృద్ధుడు బాలుడిని చేరదీయాలనే ప్రేమగా పరీక్షించాడు.
(D) వృద్ధుడు బాలుడిని పరీక్షించి ప్రేమగా చేరదీశాడు.

14. రవి అన్నం తింటూ సినిమా చూస్తున్నాడు. – ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం? [ ]

(A) అప్యర్థక వాక్యం
(B) శత్రర్థక వాక్యం
(C) క్త్వార్థక వాక్యం
(D) చేదర్థక వాక్యం

15. అందరు పరీక్షలు రాశారా? – ఇది ఏ రకమైన వాక్యం? [ ]

(A) ప్రశ్నార్థక వాక్యం
(B) నిశ్చయాత్మక వాక్యం
(C) తద్ధర్మార్థక వాక్యం
(D) సామర్థ్యార్థక వాక్యం

16. ఆహా! ఎంత బాగుందో! – ఇది ఏ రకమైన వాక్యం? [ ]

(A) విధ్యర్థక వాక్యం (B) హేత్వర్థక వాక్యం

(C) ఆశ్చర్యార్థక వాక్యం (D) నిషేధార్థక వాక్యం

17. పేరు తెలియని వ్యక్తిని గూర్చి తెలియజేయు సందర్భంలో వాడే జాతీయాన్ని గుర్తించుము. [ ]

(A) కబంధహస్తాలు (B) సుగ్రీవభ్రాత

(C) అగస్త్యభ్రాత (D) సుతీక్ష్ణభ్రాత

18. కాలధర్మం చెందడం – ఈ జాతీయానికి అర్థం గుర్తించండి. [ ]

(A) కాలాన్ని గౌరవించడం (B) ధర్మం చేయడం

(C) జన్మించడం (D) మరణించడం

● క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన వాక్యాలు రాయండి. **2×1=2**

19. అగ్రతాంబూలం

..............................................................................................................

..............................................................................................................

20. స్మితకాంతి

..............................................................................................................

..............................................................................................................